తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, అక్టోబర్ 06, 2025 | సంపుటి-1 సంచిక-294 పేజీలు-9
The Largest Readers Local Digital Daily

## స్థానికంలో బీజేపీ సత్తా చాటుదాం

- వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి
- గ్రామీణ ప్రాంతాల్లో పట్టుసాధించాలి
- చంటి దేవికను గెలిపించుకుందాం
- ఎన్నికల్లో బిజెపి జెండా వైపు యువత మొగ్గు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- చౌటకూర్ బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థిగా చంటి దేవిక ప్రభ
- రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో బీజేపీలో చేరిన చంటి దేవిక

2





# పుల్లు కిక్కు..

రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

- మతిపోయేంతగా మద్యం విక్రయాలు
- రెండు రోజుల్లోనే రూ.32.97 కోట్లు
- నెలలో రూ.260.26 కోట్ల విలువైన లిక్కర్ సేల్
- గాంధీ జయంతి వేడుకలు సద్వినియోగం
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- అటకెక్కిన అధికారుల ఆదేశాలు

3

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి వేడుకలు ఒకే రోజు కావడం విశేషమైంది. సందర్భాలు ఏవైనా ప్రాధాన్యత మద్యానికేనని మతి పోయేంతగా విక్రయాలు జరిగాయి. కోట్ల రూపాయల ఆదాయం అందించి మద్యం ప్రియులు తమ సత్తా చాటుకున్నారు. పండగలు ఏవైనా, పరిస్థితులు ఎలా ఉన్నా, అధికారిక ఆదేశాలు జారీ చేసిన పర్వాలేదు. మద్యం విక్రయాలను అడ్డుకోవడం సాధ్యం కాదని మద్యం ప్రియులు నిరూపించారు. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటో తేదీన రూ.32.97 కోట్ల మద్యం కొనుగోలు చేసి, మద్యం ప్రియులు ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అధికారిక ఆదేశాలు అటకెక్కించి, పండగలు, జయంతి వేడుకలు మద్యం సేవించకుండా అడ్డుకోవడం సాధ్యం కాదని సవాల్ చేశారు.

-ఉమ్మడి మెదక్ బ్యూరో (సిరి న్యూస్)

## దొంగలని అనుమానంతో నిప్పంటించిన యువకులు

నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు

2

## స్మశాన వాటికలో కెమికల్ డ్రమ్ముల దగ్ధం

- కృష్ణారెడ్డిపేటలో గుర్తుతెలియని వ్యక్తుల చర్య
- దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

9



# గులాబీ జెండా ఎగరేద్దాం

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..
- సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం బీఆర్ ఎస్ కైవసం చేసుకోబోతుంది
- ప్రజలను దోచుకోవడంతో కాంగ్రెస్ బీజేపీలు దొందుదొందే
- కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా
- ఓటు రాజకీయాలు మానుకోవాలి
- నమ్మి ఓటేసిన ప్రజలను రేవంత్ రెడ్డి నట్టేట ముంచిండు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు



4

ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. న్యాల్కల్ మండల మాజి ఎంపీపీ పాండు రంగా రావ్ పాటిల్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుగుతుందన్నారు.

- జహీరాబాద్,(సిరి న్యూస్)

# స్థానికంలో బీజేపీ సత్తా చాటుదాం



- వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి
- గ్రామీణ ప్రాంతాల్లో పట్టుసాధించాలి
- చంటి దేవికను గెలిపించుకుందాం
- ఎన్నికల్లో బిజెపి జెండా వైపు యువత మొగ్గు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- చౌటకూర్ బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థిగా చంటి దేవిక ప్రభు
- రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో బీజేపీలో చేరిన చంటి దేవిక

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 5 (సిరి న్యూస్):** స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ ఎస్సీ మహిళా జడ్పీటీసీ రిజర్వేషన్ రావడంతో చౌటకూర్ జడ్పీటీ సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు చంటి దేవిక ప్రభు అడ్వకేట్ సిద్ధమవుతున్నారు. వట్ పల్లి మండలం పోతుల బోగూడ గ్రామానికి చెందిన అడ్వకేట్ చంటి ప్రభు కూతురు కుమారి చంటి దేవిక ఎమ్మెస్సీ ఎల్ఎల్ బీ సంగారెడ్డి కోర్టులో ట్రైనింగ్ చేస్తూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేశారు. ప్రజాసేవ చేసేందుకు తండ్రి చంటి ప్రభు ప్రోత్సాహంతో చంటి దేవిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆదివారం జోగిపేటలో జరిగిన బీజేపీ అలయ్ బలయ్ కార్యక్రమంలో చౌటకూర్ బీజేపీ అభ్యర్థిని అధిష్ఠానం ఫైనల్ చేసింది. సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చౌటకూర్ జెడ్పిటిసి అభ్యర్థిగా చంటి దేవికను ప్రకటించింది. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలను సాధించాలంటే స్థానిక సంస్థల్లో పాగా వేయడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించాలని చూస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు స్థానిక ఎన్నికలు తొలి మెట్టుగా భావించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదన్నారు. స్థానిక ఎన్నికల్లో చౌటకూర్ మండలం నుంచి జడ్పీటీసీగా పోటీ చేసి మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసేందుకు చంటి దేవిక జరిగే ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బీజేపీ అభ్యర్థిగా చౌటకూర్ జడ్పీటీసీ బరిలో నిలువనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగప్ప, బసవ రాజ్ పటేల్, జగదీశ్వర్ పటేల్, రాజేశ్వరరావు దేశ్పాండే, న్యాయవాది చంటి ప్రభు, సార రాజ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ముకుందం, నాగులపల్లి అంజా గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ చారి, ప్రభు రెడ్డి, సుధాకర్ గౌడ్, జోగినాథ్, సాయి కృష్ణ, ప్రభు గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీపీ



**రాయికోడ్,అక్టోబర్05(సిరిన్యూస్):** రాయికోడ్ మండల తాజా మాజీ ఎంపీపీ సిర్గపురం మొగులప్ప జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో ఆదివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆందోల్ మండలం సంగుపేట వద్ద గల లక్ష్మీ నరసింహా ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తాజా మాజీ ఎంపీపీ సిర్గపురం మొగులప్ప భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ సిర్గపురం మొగులప్పను కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మొగులప్ప మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పలువురు మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# దొంగలని అనుమానంతో నిప్పంటించిన యువకులు

- నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు

**చేగుంట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** దొంగలని అనుమానంతో నిప్పు అంటించిన యువకులు, తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి నిందితులను రిమాండ్ కు తరలించామని రామయంపేట్ సిఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు,వివరాలకు వెళితే చిన్న శంకరంపేట మండలం లోని జంగరాయి గ్రామానికి చెందిన బందెల మోహన్, ఎర్రోళ మహిపాల్ ఇద్దరు కలిసి చేగుంట మండలంలోని వడియారం గ్రామం లోని ఎర్రోళ మహిపాల్ అత్తగారింటికి కలవడానికి వచ్చినారు. మధ్యరాత్రి సమయమున వారు తిరిగి వెళ్లే క్రమంలో బైక్ దగ్గర ఉన్న వాళ్ళు, వీళ్ళని బైకు దొంగలు అనే అనుమానంతో దొంతి రామకృష్ణ, గుండ్ల రమేష్, మరికూకల అనిల్ , కొంతమంది గ్రామస్తులు కలిసి వారిని పట్టుకుని కరెంటు స్తంభానికి,కట్టేసి దేహ శుద్ధి చేసి, అదే క్రమంలో మోహన్ జేబులో ఉన్న పెట్రోల్ తీసి అతని పైననే పోసి లైటర్ తో నిప్పంటించినారు. ఈ క్రమంలో బందెల మోహన్ కు తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు అదే రోజు రాత్రి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించినారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నారు అని అన్నారు. మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ముగ్గురిని రిమాండ్కు తరలించామని సిఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




# ఫుల్లు కిక్కు..

- మతిపోయేంతగా మద్యం విక్రయాలు
- రెండు రోజుల్లోనే రూ.32.97కోట్లు
- నెలలో రూ.260.26 కోట్ల విలువైన లిక్కర్ సేల్
- గాంధీ జయంతి వేడుకలు సద్వినియోగం
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- అటకెక్కిన అధికారిక ఆదేశాలు

## రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి వేడుకలు ఒకే రోజు కావడం విశేషమైంది. సందర్భాలు ఏవైనా ప్రాధాన్యత మద్యానికేనని మతి పోయేంతగా విక్రయాలు జరిగాయి. కోట్ల రూపాయల ఆదాయం అందించి మద్యం ప్రియులు తమ సత్తా చాటుకున్నారు. పండగలు ఏవైనా, పరిస్థితులు ఎలా ఉన్నా, అధికారిక ఆదేశాలు జారీ చేసిన పర్వాలేదు. మద్యం విక్రయాలను అడ్డుకోవడం సాధ్యం కాదని మద్యం ప్రియులు నిరూపించారు. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటో తేదీన రూ.32.97 కోట్ల మద్యం కొనుగోలు చేసి, మద్యం ప్రియులు ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అధికారిక ఆదేశాలు అటకెక్కించి, పండగలు, జయంతి వేడుకలు మద్యం సేవించకుండా అడ్డుకోవడం సాధ్యం కాదని సవాల్ చేశారు.**

**ఉమ్మడి మెదక్ బ్యూరో (సిరి న్యూస్)**

దసరా, గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులు బందుకు అధికార యంత్రాంగం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆదేశాలు అయిత జారీ చేశారు కానీ, ఆచరణ సాధ్యమయ్యే పని కాదని తెలుస్తోంది. అధికారికంగా వైన్స్, బార్ షాపులు మూసివేశారు. కానీ అంతకు ముందు రోజు ఎప్పుడు జరగని విధంగా మద్యం విక్రయాలు జోరుగా జరిగాయి. కోట్ల రూపాయల ఆదాయం వస్తుంటే ప్రభుత్వాలు మాత్రం వద్దంటాయా? మద్యం విక్రయాలకు సంబంధించిన దొడ్డిదారి వ్యవహారాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులకు పక్కా సమాచారం ఉన్నప్పటికీ, పట్టించుకునే దిశగా ఎవరు ప్రయత్నించే ప్రసక్తి ఉండదు. ఆదాయ వనరులను పెంచుతుంటే ఎక్సైజ్ అధికారులను ఆదేశించడం, బెల్ట్ షాపుల నిర్వాహణ నిర్మూలించడం సాధ్యం కాదని స్పష్టమౌతుంది. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణ రోజురోజుకు పునరావృతం అవుతున్నాయి. సమయం, సందర్భం, ఎలాంటి అధికారిక ఆదేశాలతో పని లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే లక్షల రూపాయలు వెచ్చించి, అధికారికంగా టెండర్ వేయడం కంటే బెల్టు షాపు ఒక్కటి చాలు అనిపించేలా విక్రయాలు జరుగుతున్నాయి. వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎమ్మార్పీ ధరలకు మద్యం బాటిల్స్ కొనుగోలు చేస్తున్నారు. ప్రతి బాటిల్పై 20 నుంచి 30 రూపాయలు అధిక ధరలను ఆశిస్తూ మద్యం విక్రయిస్తున్నారు. నమ్మినవారు ఆస్తులు పెంచుకుంటున్నారు. సేవించినవారు ఆస్తులతో పాటు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు.

### –ఉమ్మడి మెదక్ జిల్లాలో మద్యం అమ్మకాల జోరు

దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో మద్యం అమ్మకాల జోరు కొనసాగింది. అక్టోబర్ 2న దసరా పండుగ జరిగిన విషయం తెలిసిందే. ఆ రోజు గాంధీ జయంతి కావడంతో మద్యం దుకాణాలు మూసివేశారు. అయితే, అంతకు ముందే అంటే సెప్టెంబరు 30, అక్టోబరు 1న, రెండు రోజుల్లోనే ఉమ్మడి జిల్లాలో రూ.32.97కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడం విశేషం. ఇక సెప్టెంబర్ నెల మొత్తంలో అంటే 30 రోజుల్లో ఉమ్మడి జిల్లాలో రూ.260.26 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

### –నెలలో రూ.260.26 కోట్ల విలువైన లిక్కర్ సేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 13 ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. మెదక్ జిల్లాలో మెదక్, రామాయంపేట, నర్సాపూర్, సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, మిరుదొడ్డి, చేర్యాల, హుస్నాబాద్ స్టేషన్లు ఉన్నాయి. అత్యధికంగా సంగారెడ్డి జిల్లాలో ఒక్క సెప్టెంబరు నెలలోనే రూ.129.08 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక్క నెలలోనే రూ.260.26 మద్యం అమ్మారు. గత ఏడాది 2024 సెప్టెంబర్ ఉమ్మడి జిల్లాలో మొత్తం రూ.237.97 మద్యం విక్రయం జరిగింది.

### –రెండు రోజుల్లోనే రూ.32.97కోట్లు

దసరా, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో మద్యం సేల్స్ పడిపోతాయని ఎక్సైజ్ అధికారులు భావించారు. అయితే గతంతో పోల్చితే అమ్మకాలు పెరగడం గమనార్హం. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం దుకాణాలు మూసి వేశారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 30, అక్టోబరు 1నే మద్యం అమ్మకాలు పెద్దఎత్తున జరిగాయి. సెప్టెంబర్ 30న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.23.31 కోట్ల మద్యం సేల్ అయ్యింది. అలాగే అక్టోబరు 1న కూడా రూ.9.66 కోట్ల మద్యం సేల్ అయ్యింద్. ఈ రెండు రోజుల్లోనే రూ.32.97 కోట్ల సేల్ జరిగింది. రెండు రోజుల ముందే మద్యం ప్రియులు తమకు కావాల్సిన మద్యం తీసుకువెళ్లి నట్లు ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. రాగా, దసరా పండుగతో ఉమ్మడి జిల్లాలో 15శాతం మద్యం అమ్మకాల్లో పెరుగుదల ఉంటుందని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇది ప్రతి ఏటా ఉండేదేనని, మిగతా రోజుల్లో ఎప్పటిలాగే అమ్మకాలు ఉంటాయని పేర్కొన్నారు.

### –అనుకున్న పథకం ప్రకారం విక్రయాలు

మద్యం విక్రయాలు అనేది కేవలం వైన్స్, బార్ షాపు ద్వారా మాత్రమే జరగడం లేదు. వాటిని తలదన్నే విధంగా బెల్ట్ షాపుల్లో విక్రయాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వహణపై సంబంధిత అధికారులు పట్టింపు చెయ్యరు. ఎందుకంటే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయాన్నిచ్చేది ఒక్క ఎక్సైజ్ శాఖ మాత్రమే కాబట్టి ఆదాయాన్నిచ్చే శాఖను ఆదేశించడం, మద్యం విక్రయాలను అడ్డుకోవడం సాధ్యమయ్యే పని కాదు. అందుకు నిదర్శనంగా వైన్స్, బార్ షాపుల మూసివేత అవకాశాన్ని పక్కా ప్రణాళిక ప్రకారం అందరూ కలిసి సద్వినియోగం చేసుకున్నారు. వైన్స్ షాపులలో జరగాల్సిన విక్రయాలు బెల్టు షాపుల్లో జరిగాయి అంతే.

### టెండర్ వేయడం ఎందుకు?

ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన వైన్స్ షాపులపై టెండర్లు వేస్తున్నారు. మద్యం విక్రయాలపై ఎలాంటి ఒత్తిడి లేనప్పుడు, విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నప చ్చాడు టెండర్లు వేయడానికి అంతగా ఆసక్తి ఎందుకు చూపెడుతున్నారు? ఎక్సైజ్ అధికారులు ప్రోత్సాహంతో బెల్ట్ షాపుల నిర్వహణ ద్వారా అధిక ధరలకు మద్యం విక్రాలు జరుగుతున్నాయి కదా? అలాంటప్పుడు వైన్స్ కోసం ఆరాటపడాల్సినంత అవసరం ఏముంది? లక్షల రూపాయలు వెచ్చించి టెండర్ వేయడం వల్ల ప్రయోజనం ఏమిటన్న సందర్భం ప్రశ్నార్ధకమైంది. ఎవ్వరు వైన్స్ షాపులను దక్కించుకున్నా బెల్టుషాపుల నిర్వహణ కొనసాగడంలో ఎలాంటి సందేహం ఉండదు. సంబంధిత ఎక్సైజ్ అధికారులతో రిలేషన్ కలుపుకొని బెల్ట్ షాపులు నిర్వహిస్తే సరిపోతుంది. సమయం సందర్భం లేకుండా అమ్మకాలు చేయడం వల్ల వైన్స్ షాపులకు మించిన ఆదాయం బెల్ట్ షాపుల నిర్వాహకులకు దక్కుతుంది. రాత్రి, పగలు, ఆదేశాలు, అర్హతలతో ఎలాంటి సంబంధం లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించుకునే స్వాతంత్ర ఉన్నప్పుడు టెండర్లపై ఆసక్తి చూపించే అవకాశం లేదని గత బాధితులు బహిర్గతంగా మాట్లాడుతున్నారు. ఈ ప్రకారం చూస్తే మద్యం ప్రియులకు అందు బాటులోకి మందు పథకం తీసుకువచ్చే క్రమంలో బెల్ట్ షాపులు అత్యధికంగా వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# గులాబీ జెండా ఎగరేద్దాం

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



- ఉమ్మడి జిల్లాలో బీఆర్ ఎస్ మార్క్ చూపిద్దాం
- సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం బీఆర్ ఎస్ కైవసం చేసుకోబోతుంది
- ప్రజలను దోచుకోవడంతో కాంగ్రెస్ బీజేపీలు దొందుదొందే
- చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా
- ఓటు రాజకీయాలు మానుకోవాలి
- నమ్మి ఓటేసిన ప్రజలను రేవంత్ రెడ్డి నట్టేట ముంచిండు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**జహీరాబాద్, అక్టోబర్ 05 (సిరి న్యూస్) :** ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. న్యాల్కల్ మండల మాజి ఎంపీపీ పాండు రంగా రావ్ పాటిల్ ఆధ్వర్యంలో రజోల ,మరియం పూర్,గణేష్ పూర్ గ్రామాల & తదితర బీజేపీ నాయకులు ఈ రోజు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే మాణిక్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీకి నుండి బీఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపీపీ పాండు రంగా రావ్ పాటిల్ ,నాయకులు బస్వరాజ్ పాటిల్ ,మల్లప్ప , వీర్శెట్టి , రాజు,జరెప్ప,గార్లతో పాటు దాదాపు 35 మంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారిని మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు , జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు BRS కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, అప్పారావ్ పాటిల్ , దేవదాస్,హనీఫ్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుంది. జహీరాబాద్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటాం. తెలంగాణ ప్రజలను మోసగించడంలో, దోచుకోవడంలో కాంగ్రెస్-బీజేపీ రెండు దొందూ దొందే. ఒక పార్టీది మోస చరిత్ర, మరొక పార్టీది ద్రోహ చరిత్ర చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు అన్నారు.బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే.. తెలంగాణ పాలిట శకునిలే అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా... 8 ఎంపీలను గెలిపించారన్న కృతజ్ఞత కూడా బీజేపీకి లేదు అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలే కేంద్రానికి ప్రాధాన్యం.. ఓటు రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది. ఆనాడు దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదన్నారు. నల్లధనం తెచ్చి రూ. 15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది?, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. రూ. 350 ఉన్న సిలిండర్‌ను రూ. 1,200, రూ. 65 ఉన్న పెట్రోల్‌ను రూ. 100 దాటించారు. 2017 నుంచి కొత్తగా జీఎస్టీ తెచ్చి పప్పు, ఉప్పు, సబ్బు, నూనె, షర్ట్, ప్యాంట్, టీవీ, సైకిల్, మోటార్, కారు.. ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి ప్రజలను పీడించింది మీ బీజేపీ ప్రభుత్వమే కదా? అన్నారు. పెంచింది మీరే, తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నది మీరే అని ఎద్దేశ చేశారు. ఎన్నికలు రాగానే చారానా తగ్గించుడు, ఎన్నికలు అయిపోగానే రూపాయి పెంచుడు.. ప్రజలను ప్లాన్డ్‌గా మోసం చేస్తున్నారు. తెలంగాణకు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అన్నారు. కేసీఆర్ తెలంగాణే తన ప్రాణంగా భావించారు. ఎవరికి కష్టం వచ్చినా ఊరుకోలేదన్నారు. కాని రేవంత్ రెడ్డి మాత్రం నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచుతున్నాడు అన్నారు. యూరియా కోసం ఏనాడైనా ఇంత తిప్పలు పడ్డామా? యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందా లేదా? అన్నారు. తెలంగాణ రైతులంటే రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకి చిన్నచూపు ఎందుకన్నారు. ఆరుగాలం కష్టపడే రైతు పట్ల ఎందుకు అంత వివక్ష? అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు రాబట్టేందుకు కృషి చేయాలి.. కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి అని అన్నారు.



# ఆర్ఎస్ఎస్ స్వయం సేవలో నూరేళ్ల ప్రార్థనం




**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏర్పాటు అయి సరిగ్గా వందేళ్ళు అవుతోంది. 1925 అక్టోబర్ 25 విజయదశమి వేళ ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటోంది. బ్రిటిష్ ఇండియాగా దేశం ఉన్న సమయంలో ఆర్ఎస్ఎస్ పుట్టింది గుమ్మడిదల మండల పరిధిలోని ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఏర్పాటు అయ్యి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం సందర్భంగా గుమ్మడిదలలో మహా పాద సంచలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గుమ్మడిదల గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్రెడ్డి ప్రధాన వక్తగా తెలంగాణ ప్రాంత భౌతితెలంగాణ ప్రాంత బౌద్ధిక్ ప్రముక పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏర్పాటు అయి సరిగ్గా వందేళ్ళు అవుతోంది. 1925 అక్టోబర్ 25 విజయదశమి వేళ ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ధి ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది బ్రిటిష్ ఇండియాగా దేశం ఉన్న సమయంలో ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన మరో 25 ఏళ్లకు గానీ దేశానికి స్వాతంత్ర్యం రాలేదు. ఇదిలా ఉంటే మహాత్మా గాంధీ 1915 తరువాత భారత దేశంలో స్వతంత్ర్య పోరాటం వైపు అడుగులు వేశారు. ఆయన స్వతంత్ర్య పోరాటంలో పూర్తి యాక్టివ్ గా మారారు. అదే సమయంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది. ఒకవైపు స్వరాజ్య పోరాటం ఉధృతంగా సాగుతున్న వేళ ఆర్ఎస్ఎస్ పురుడు పోసుకుంది ఆర్ఎస్ఎస్ 1925 లో డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ స్థాపించారు. ఆ తరువాత ఆర్ఎస్ఎస్ తన ప్రస్థానాన్ని పెంచుకుంటూ వస్తోంది. అనేక భాగాలుగా శాఖలుగా విస్తరించి బ్రిటిష్ ఇండియాలో తదనంతర స్వతంత్ర్య భారతదేశంలో తన వంతు పాత్రను పోషించింది. ఇక సేవా విద్యా రాజకీయ సాంస్కృతిక విభాగాలు ఆర్ఎస్ఎస్ లో కీలకంగా పనిచేస్తూ వచ్చాయి ఆర్ఎస్ఎస్ అనేక సార్లు దేశంలో నిషేధానికి గురైంది. మొదటి సారి 1948 జనవరి 30న మహాత్మాగాంధీ హత్య తరువాత వచ్చిన అభియోగాల నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ మీద నిషేధం విధించారు. ఆ తరువాత మరి కొన్ని సందర్భాల్లోనూ అలాగే జరిగింది. అయితే నిషేధించినా కూడా ఆర్ఎస్ఎస్ ప్రయాణం ఎక్కడా ఆగలేదు. అందుకే ఈ రోజు వందేళ్ల పండుగకు సిద్ధమైంది అని తెలిపారు..

# పెద్దమ్మ భవాని ఊరేగింపు మహోత్సవం



**సదాశివపేట. అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** రజక కేరిలోని శ్రీ పెద్దమ్మ భవాని మందిరం అమ్మవారి విగ్రహా ఊరేగింపు గారెల తుల్జారాం జిటిఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఊరేగింపులో పాల్గొనాలని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, అనంతరం పాల్గొన్న భక్తులకు మహన్న ప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వైష్ణవికి ఆల్ ఇండియా ర్యాంక్



**జహీరాబాద్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాలా మియాపూర్ నుండి, జహీరాబాద్ కు చెందిన విద్యార్థిని కుమారి. పవార్ వైష్ణవీ కి ఆల్ ఇండియా 319 ర్యాంక్ తో MBBS లో ఉస్మానియా మెడికల్ కాలేజీ లో ప్రవేశం పొందినా సందర్భంగా కళాశాల అధినేత్రి శ్రీ మతీ ప్రమిల రాణి మేడం సహకారంతో సన్మాన కార్యక్రమంలో భాగంగా మార్కెటింగ్ టీమ్, శాలువ పూలమాలతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెటింగ్ టీం సభ్యులు, బానోతు అనిల్ సింగ్, రాజు పవార్ అశోక్ జాదవ్ లు పాల్గొనడం జరిగింది..

# నేడు మహా పాదయాత్ర ప్రారంభం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబరు 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పాత బస్టాండ్‌లోని నవరత్న ఆలయం నుండి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి మూడవసారి మహా పాదయాత్ర ప్రారంభమవుతోంది.. ఈ యాత్ర సుమారు 1600 కిలోమీటర్లు శంకర్పల్లి మీదుగా తిరుపతి చేరుకొని వెంకటేశ్వరుని దర్శనం చేసుకుని అక్కడినుండి కాణిపాకం సిద్ధి వినాయకుని దర్శనం చేసుకుని అక్కడనుండి అరుణాచలం గిరి ప్రదర్శన చేసుకుని శబరిమల కొండకు పయనమవుతారు. సుమారు 30 మంది అయ్యప్ప స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. యాత్ర ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి, అయ్యప్ప స్వామి ఆశీర్వాదం కోరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని నిర్వాహకులు గురుస్వామి సాహితీ రాము తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ హాజరై, స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన ఆహ్వానించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# ఐక్యతకు నిదర్శనం అలయ్ బలయ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి




**అమీన్ పూర్, అక్టోబర్ 5 (సిరిన్యూస్):** ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని చేపట్టే కార్యక్రమమే ఆలయ బలయ్ అని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలను మతం, కులం పేరుతో విడదీసే కుట్ర జరుగుతుందని, అలాంటి కుట్రలు ఎప్పటికి ఫలించవన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఈ వేడుక నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐక్యతకు నిదర్శనం అలయ్ బలయ్ అని.. మాజీ గవర్నర్ దత్తాత్రేయ గత 20 ఏళ్లుగా దసర మర్నాడు హైదరాబాదులో ఘనంగ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బీబీ పటేల్ ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లాలో నిర్వహిం చడం సంతోషదయాకమన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతూ మన సంస్కృతి దేశ ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, బీజేపీ రాష్ట్ర నాయకులు దేశ్ పాండే, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# స్వయంసంగ్ శతాబ్ది ఉత్సవాలు





**సదాశివపేట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** రాష్ట్రీయ స్వయం సంగ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఆదివారం నాడు పద సంచలనం శ్రీ పాత పెరుమళ్ళ మందిరం నుండి మొదలుకొని మాణిక్ ప్రభు మందిర్ మీదుగా రామ మందిరం ముందు నుండి శాస్త్రి రోడ్డుమీదుగా సుభాష్ రోడ్ నుండి గాంధీచౌక్ మీదుగా బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది సంఘ కార్యకర్తలు గణ వేషలు ధరించి, పురవీధుల గుండా పదసంచనలు చేస్తూ ముందుకు సాగుతుంటే ఒక పండగ వాతావరణం ఏర్పడింది. ఈ వంద సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో దేశం లో సంఘం చేసిన వివిధ రకాల సేవలను గురించి, జిల్లా ప్రచార తన ఉపన్యాసంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార సర్దార్ జి, ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ ఇతర స్వయం సేవకులు పాల్గొన్నారు.

# అందరం కలసి మెలసి పనిచేయాలి



- మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్‌చార్జి డా. ఏ. చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో గల పటేల్ ఫంక్షన్ హాల్లో మాజీ మంత్రి డా. ఏ.చంద్రశేఖర్ గారి అధ్యక్షతన మండల కాంగ్రెస్ నాయకులతో స్థానిక సంస్థల ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశ సభను ఏర్పాటు చేయడం జరిగింది...ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి డా॥చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ అందరం కలసి మెలసి కాంగ్రెస్ పార్టీ లో పని చేయాలి, కులలకు మతాలకు అతీతంగా పార్టీ కొరకు పని చేయాలి పార్టీ లోనే ఉంటూ పార్టీకి నష్టంకలిగించే విధంగా పనిచేయరదు రాష్ట్ర స్థాయిలో ప్రతి విషయాలను చర్చించి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తాము, కార్యకర్తలకు అన్ని విధాలుగా ఆదుకుంటాము, గెలుపే ధ్యేయంగా అందరం కష్టపడాలి రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరికి బి ఫామ్ ఎవరికి వచ్చిన మనం జెండా క్రింద ఉండి పనిచేయాలి, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి తెలియ జేయండి,ఎంపిటీసీ,సర్పంచ్, వార్డు మెంబర్, గెలుపు కొరకు రాత్రి పగలు నేను దగ్గర ఉండి కష్టపడి గెలిపించుకొంట, కష్టపడి పనిచేసిన వారికి నేను అన్ని విధాలుగా ఆదుకొంటము కోహిర్ మున్సిపాలిటీ కి అతి త్వరలోనే అభివృద్ధి పనుల కొరకు తప్పకుండా అందరం కలిసి త్వరలో పనులు చేపట్టాలే పనిచేస్తాము మన రాష్ట్ర ప్రభుత్వం కోహిర్ మండలానికి కూడా అభివృద్ధి పనులు ఇవ్వడం జరుగుతుంది.. కావున మండలంలోని అన్ని గ్రామలా పార్టీ పెద్దలు అందరు కలసి పని చేసి పార్టీని గెలిపించుకోవలని నాయకులను కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి గారు,మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్ గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ గారు,PACS చైర్మెన్ రియాజ్ గారు, మాజీ ఎంపీపీ శౌకత్ అలీ గారు, మాజీ వైస్ ఎంపీపీ షాకిర్ అలీ గారు,మాజీ ఎంపిటీసీలు మల్లన్న పాటిల్ గారు, అశోక్ గారు,జ్ఞానరత్నం గారు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాస్సుమ్ గారు,కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి గారు, మల్లికార్జున్ గారు,శంషీర్ గారు, ఆర్షద్ గారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముజామిల్ గారు, ఉప అధ్యక్షులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



**అందోల్ అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రుద్రాసేన యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దేవి నవరాత్రులలో భాగంగా అమ్మవారిని కాళికాదేవి అవతారంలో పూజ నిర్వహించి అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు. రుద్ర సేన యూత్ సభ్యులు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ రేఖ ప్రవీణ్ శాలువాలతో వీరికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, కిరణ్, నరేందర్, శ్రీహరి, గూడెం చందు, కార్తీక్, అనిల్, సాయి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో నువ్వా నేనా?

- దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు
- సూర్య కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు





**ఆందోల్ అక్టోబర్ 5 (సిరి న్యూస్):** ఆందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ ఆల్మాయిపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత నువ్వా నేనా అనీ పోటీపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇద్దరు పనిచేశారు. ఒక్కరు దుర్గాప్రసాద్, ఇంకొక్కరు సూర్య కిరణ్, వీళ్ళు ఇద్దరు దామోదర రాజనర్సింహ గెలుపు కోసం పనిచేశారు. ఇద్దరు దామోదర రాజనర్సింహకు మంచి సన్నిహితంగా ఉంటారు, ఐతే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి దక్కుతుంది అనేది అయోమయం ఉంది. నువ్వా నేనా, నువ్వా నేనా, ఇలా ఇద్దరు పోటీపడుతున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎవరిపై మొగ్గు చూపుతాడు అనే విషయం చర్చనియంగా మారింది. వీరిద్దరూ ఒకే పార్టీకి చెందినవారు అయినందున ప్రజలకు అర్థం కాక అయోమయంలో ఉన్నారు. ఇలా ఉండగా చివరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు ఎవరిపై ఉంటుందో వేచి చూడాలని గ్రామ ప్రజలు అంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేవారికి అమ్ ఆద్మీ పార్టీ ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో ఎంపిటీసీ జడ్పిటిసి లకు పోటీ చేసే అభ్యర్థులు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు తో పాటు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ మిట్టపల్లి రాజేశ్వర్ తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే కాకుండా వివిధ పార్టీల నాయకులు టికెట్లు రాని వాళ్ళు ఉంటే తమ పార్టీకి దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దూర ప్రాంతాలు ఉన్న వాళ్లు తమ ఫోన్ నెంబర్ కు 9000738683 సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో చేసిన అభివృద్ధి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీర్వాల్ ఎన్నిక సమయంలో ప్రతి ఇంటింటికి ప్రచారం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. విద్య వైద్యం, ఢిల్లీలో ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని ఆయన అన్నారు. ఏది ఏమైనా జడ్పిటిసి, ఎంపిటీసీ స్థానాలలో తమ పార్టీ అభ్యర్థులు నిలబెడతామని ఆయన అన్నారు. ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని లేదా ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.




# ఎంబీబీఎస్ సీట్ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డిలో గల వైయస్సార్ భవన్ లోని సంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం తరపున ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలు విజయం సాధించిన జంగం ధీరజ్ స్వామి, మఠం బిల్వ శ్రేష్ట, పట్లోళ్ల సుదీప, చల్మెడ మహాదేవ్ పడిశెట్టి శ్రావ్య మడపతి కాత్యాయని, నాయి కోటి కీర్తన లను మెమెంటోలతో, శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్లు సంఘంలో చాలా ప్రధాన పాత్ర వహిస్తారు అలాగే వైద్య నారాయణ హరి అన్నారని పేర్కొన్నారు. ముఖ్య అతిథు డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మీరు కాబోయే డాక్టర్లు ఇక్కడికి ఆపకుండా ఎమ్మెస్ ఎండి చేసి మంచి భవిష్యత్తును సాధించగలరని మనస్ఫూర్తిగా నేను కోరుచున్నానన్నారు. ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి కార్యదర్శి సుధాకర్ గౌడ్, అధికార ప్రతినిధి మంగ గౌడ్ కార్మిక విభాగ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ యువజన యువజనవిభాగం అధ్యక్షుడు జావీద్ సంగమేశ్వర్ శివ ప్రభు ముఖ్య అతిథులు డాక్టర్ మల్లికార్జున ఎన్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**మెదక్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణ పిట్లంబేస్ శాఖ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పిట్లంబేస్ శాఖ మున్నూరు కాపు సంఘం భవనంలో ఆదివారం బట్టి జగపతి,బండ నారాయణ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆకారం యాదగిరి,ఉపాధ్యక్షులుగా బండ సిద్దయ్య,గాజుల సురేష్, సంగాయిపేట కిషన్, మేర్గు రాజు,ప్రధాన కార్యదర్శిగా సంగాయిపేట నర్సింలు, కార్యదర్శులుగా సింగంశెట్టి తిరుపతి,కొప్పుల నర్సింలు, సంగాయిపేట కృష్ణ,బాలయ్య కోశాధికారిగా ఆకుల భిక్షపతి ఆడిటర్లుగా కొత్త దశరథం, సింగంశెట్టి నర్సింలు,అల్లం మధు,కార్యవర్గ సభ్యులుగా ఆది శ్రీనివాస్, బండ కుమార్, నాయిని అశోక్, పైనం రమేష్, జిలుకర మల్లేశం,కొంగోటి సత్యనారాయణ,పూల పెద్ద అంజయ్య,అప్పాల మోహన్, సలహాదారులుగా బట్టి జగపతి, కొప్పుల పోచయ్య,బండ నారాయణ,చల్లా నరేందర్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# ఆగని బెల్ట్ దందా..



- ఎన్నికల కోడ్ వచ్చినా యథేచ్ఛగా అమ్మకాలు
- తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం, విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



**చేగుంట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలో ఉన్న గ్రామాల్లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల కోసం, ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన, రాష్ట్రంలో ఎన్నికల నియామావళి అమల్లోకి వచ్చిన, బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు, ఆరు కాయల కొనసాగుతుంది , గ్రామాలలో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుండి మొదలై రాత్రి ఒంటిగంట వరకు కొన సాగుతున్న మద్యం అమ్మకాలు, ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు,ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొన సాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ, గాంధీ జయంతి పండుగలు అనే తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్థం, చేగుంట పట్టణ ప్రాంతంలో వైన్స్ లు రాత్రి 10 గంటలకు మూసివేయగా, బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా, తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది.

## గ్రామాలలో పేరుకే కిరాణం, హోటల్ అమ్మేది మద్యం?

చేగుంట మండలం లో ఉన్న గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు, హోటల్ నిర్వహిస్తూ, లోపల వైన్ షాపుల మాదిరిగా పరిమిట్ రూం లాగా నిర్వహిస్తున్నారు.

## అధిక ధరలకు విక్రయాలు


చేగుంట మండల కేంద్రాల్లో ఉన్న ముడు మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుగుతుండగా, బెల్బు షాపుల నిర్వాహకులు మాత్రం అధిక ధరలకు విక్రయించి,మందు బాబులకు చిల్లులు పెడుతున్నారు. మ ండ ల ంలో. ఇ ంత జ రుగుతున ్న సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా,వచ్చినా చర్యలు తీసుకోవడం లేదా అని ప్రజలు చర్చించుకుం టున్నారు.గ్రామాల్లో కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు పని చేసి వచ్చి పట్టణానికి వెళ్లి మద్యం తాగడం ఎందుకు ఆని, గతంలో ఇండ్లలో ఉండేవారు. కానీ గ్రామాల్లో కొందరు వ్యక్తులు పేరుకే కిరాణా దుకాణాలు, హోటల్ నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్ లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనేవిధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస జరుగుతున్నఎవరూ పట్టించుకోవడంలేదు అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులైపారుతుంది.

## సంసారంలో మద్యం చిచ్చు

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరు కుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లోచిచ్చు జరుగుతున్నహి, గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తుండడం తోకొందరు. తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ పిల్లలు మందుకు బానిసై తమ మాట వినడం లేదని వాపోతున్నారు.

## అధికారుల కనుసన్నల్లోనే బెల్ట్ షాపులు?

చేగుంట మండలం లో ఉన్న ప్రతి గ్రామాలలో ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నహి. వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ పోలీస్ అధికారులు, అండదండలతో గ్రామ్ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాప్ ల వలన కూలి పని తో వచ్చిన డబ్బుతో సగం డబ్బు మద్యానికి వెచి చేస్తున్నారు, ఇంత జరుగుతున్న బెల్టు షాపుల పైన దాడులు జరగక పోవడం తో అధికారుల కనుసన్నుల్లోనే జరుగుతు న్నాయ? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఎక్సైజ్,పోలీస్ అధికారులు స్పందించి, బెల్ట్ షాపులు దాడులు నిర్వహించాలని సిటిజన్స్ కోరుతున్నారు.





# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతబ్ధి ఉత్సవాలు



- ఆర్ఎస్ఎస్ అంటే వ్యక్తి కాదు. దేశ రక్షణ కోసం పుట్టిన శక్తి.
- మెదక్ ఆర్ఎస్ఎస్ నగర ప్రముక్ డాక్టర్ ఇప్ప భానుచందర్

**మెదక్, అక్టోబర్ 5 (సిరిన్యూస్) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు.మెదక్ పట్టణంలోని ప్రభుత్వ న్యూ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.న్యూ హై స్కూల్ నుండి పద సంచలన్(భారీ ర్యాలీ)మెదక్ పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల మధ్య కొనసాగింది.ప్రజలు పూల వర్షం కురిపించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ ఆర్ ఎస్ ఎస్ నగర ప్రముక్ డాక్టర్ ఇప్ప భానుచందర్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవ సంఘు 1925 సంవత్సరంలో ప్రారంభమైందని అంచలంచెలుగా ఎదిగిన క్రమాన్ని వివరించారు,దేశం కష్టకాలంలో ఉన్న సమయంలో ఆర్ఎస్ఎస్ అందించిన సేవలను,యుద్ధం,వరదలు,దేశ హితం కోసం ఆర్ఎస్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. హిందువుల ఐక్యత కోసం, సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తుందని,ప్రతి హిందువు పంచ పరివర్తన కలిగి ఉండాలని సూచించారు. సామాజిక సమరత సమాజంలోని అన్ని వర్గాలను గౌరవించడం,స్వదేశీ వస్తువులు వాడి దేశ అభివృద్ధికి కృషి చేయడం,కుటుంబ ప్రబోధన,(కుటుంబమంతా కలిసిమెలిసి ఉండడం)పర్యావరణ పరిరక్షణ(ప్లాస్టిక్ రహిత సమాజం కోసం) మనం నిర్వహించే పండగలలో సమాజ శ్రేయస్సు,సనాతన ధర్మంతో నిర్వహించాలని కోరారు.ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘు వివిధ శాఖల ద్వారా అన్ని వర్గాలకు తమ సేవలను అందిస్తుందని,ఆర్ఎస్ఎస్ వ్యక్తిని శక్తివంతమైన వ్యక్తిగా తయారుచేసి,శక్తివంతమైన దేశంగా ఎదగడానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్,ఆనంద్ రెడ్డి,నారాయణ,బండి వెంకటే,రామ్ చరణ్ యాదవ్,నర్సింగ్ రావు కులకర్ణి,మెంగని నారాయణ,సిద్దిరెడ్డి, నందారెడ్డి,శశిధర్,దత్తు, భరద్వాజ్,ఎంఎల్ఎన్ రెడ్డి,సంతోష్,శివకుమార్ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మనోహరాబాద్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మద్దతుతో పోటీ చేసే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్ సూచించారు. ఆదివారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ అధ్యక్షతనలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మొదట జరిగే ఎంపీటీసీ ఎన్నికల్లో కాళ్లకల్ గ్రామంలో ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసే పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. అలాగే సర్పంచ్ తో పాటు 14 వార్డులలో వార్డు సభ్యులను సైతం గెలిపించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంస్కరణలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు నరేంద్ర చారి, శేఖర్ గౌడ్, ఊట్ల నాగరాజు, కొత్తూరి మహే ష్, ఎర్రోళ్ల కృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మద్యం దుకాణాలకు
# 6 దరఖాస్తులు

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి

**మెదక్, అక్టోబర్ 5 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లాలో మద్యం దుకాణాలకు శనివారం వరకు 6 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మెదక్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పోతంశెట్టిపల్లి దుకాణానికి (03) పాపన్నపేట (1) మాసాయిపేట్ (01) నార్సింగ్ (01) మొత్తం 6 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈనెల 18 వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అన్నారు.



## స్మార్ట్ షాపింగ్ మాల్ లో లక్కీ డ్రా

- హోండా యాక్టివా గెలిచిన సంతోష్



**నర్సాపూర్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** దసరా పండగ సందర్భంగా దుస్తువుల కొనుగోలు పై స్మార్ట్ షాపింగ్ మాల్ లో లక్కీ లాటరీ నిర్వహించారు ఈ లాటరీలో ద్విచక్ర వాహనం హోండా యాక్టివా బైకును బహుమానంగా పెట్టడం జరిగింది.. ప్రతి వెయ్యి రూపాయల కొనుగోలుపై ఒక లక్కీ లాటరీ టోకెన్ ఇవ్వడం జరిగింది ఎన్ని వేల రూపాయలు కొనుగోలు చేస్తే అన్ని లక్కీ లాటరీ టోకెన్లు ఇవ్వడంతో వినియోగదారులు ఎక్కువగా దుస్తువులను కొనుగోలు చేసి టోకెన్లు డ్రా బాక్స్ లో వేయడం జరిగింది ఆదివారం స్మార్ట్ షాపింగ్ మాల్ ముందు గౌడ రాజేందర్ చేతుల మీదుగా లక్కీ డ్రా తీయడం జరిగింది ఈ లక్కీ డ్రాలో నర్సాపూర్ పట్టణానికి చెందిన కన్నయగారి సంతోష్ హోండా యాక్టివా బైక్ ను గెలుపొందారని షాప్ యజమాని జమీల్ అన్నారు

# స్మశాన వాటికలో కెమికల్ డ్రమ్ముల దగ్ధం



- కృష్ణారెడ్డిపేటలో గుర్తు తెలియని వ్యక్తుల చర్య
- దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి



**అమీన్ పూర్, సెప్టెంబర్ 5 :** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట స్మశాన వాటిక వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సుల్తాన్ పూర్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం 4 సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న కిష్టారెడ్డి పేట స్మశాన వాటికలో గుర్తు తెలియని వ్యక్తులు కెమికల్ డ్రమ్ములను తీసుకువచ్చి తగలబెట్టడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దాంతో ఒక్కసారిగా కిలో మీటర్ల మేర దట్టమైన పొగ కమ్ముకోవడం, కెమికల్ వాసనతో కూడిన పొగ రావడంతో ప్రజలంతా ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పొగ ధూళి, రసాయన వాసనలతో ఉక్కిరిబిక్కిరైనా స్థానిక ప్రజలు పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

# గురుపీఠంలో సాయిబాబా కాకడ హారతి ప్రత్యేక పూజలు




- గురుపీఠం ట్రస్టు సభ్యులు రమాదేవి

**శివంపేట్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** శివంపేట్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం ఆదివారం ఉదయం 6 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా కాకడ హారతి అనంతరం ఆరు గంటల 30 నిమిషాలకు బాబా అభిషేకం, విష్ణు సహస్ర నామంతో తదనంతరం బాబా ఉత్సవ విగ్రహానికి అభిషేకం అష్టోత్తర అర్చనలు అర్చకులు శక్తి తివారి మరియు ఆశిష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిపించబడినవి. ఒకసారి పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతలు అందరి పేరుమీద గోత్ర నామాలతో సంకల్పం చేసి నామాచిన చేయడం జరిగినది. అదేవిధంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీనం గురుపరంపర దత్తారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి కథను కనుల పండుగ ఆచరించి హారతి సమర్పించడం జరిగినది. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్నం హారతి ఉంటుంది సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు షేజ్ హారతి ఉంటుందని భక్త మహాశయు లందరికీ శ్రీ గురు పీఠం చాట బిట్రెస్టు సభ్యులు తెలియజేస్తున్నారు భక్తులు సమయాన్నికూలంగా విచ్చేసి పూజలో పాల్గొని తరించగలరు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్టు సభ్యులు రమాదేవి మాధురి రాజా శ్రీ, లైరా ప్రణయ్, భాస్కర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# శిథిలావస్థలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** చిన్న శంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా ట్యాంకు శీథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో 40వేల లీటర్ల కేపాసిటి గల మిషన్ భగీరథ ట్యాంక్ ప్రమాదకర స్థాయిలో ఉంది.గ్రామానికి ఉన్న ఏకైక ట్యాంక్ ఇది ఒకటే ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉన్న ఇట్టి ట్యాంకు ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి నీటిని సరఫరా చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం గ్రామ పంచాయతీ కార్మికుడు వాటర్ ట్యాంక్ ని శుభ్రం చేయడానికి మెట్లు ఎక్కుతుండగా మెట్ల రేలింగ్ గోడ విరిగి కింద పడగా రెండు చేతులు విరిగిపోయాయి. శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకర స్థాయిలో ఉన్నటువంటి ఈ మిషన్ భగీరథ ట్యాంకును తొలగించి అక్కడ నూతనంగా ట్యాంకు నిర్మించే విధంగా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## దశదినకర్మకు హాజరైన
# మాజీ ఎమ్మెల్యే, మెదక్ ఎమ్మెల్యే



**మనోహరాబాద్, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మి గత పది రోజుల క్రితం మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి డా. రోహిత్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ఉమ్మడి మండల సొసైటీ అధ్యక్షుడు మెట్టు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు నాగులపల్లి వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, శివంపేట తాజా మాజీ ఎంపీపీ హరికృష్ణ, లతోపాటు గజ్వేల్ నియోజకవర్గం కు చెందిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. చిటుకుల మహిపాల్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డెంగ్యూతో విద్యార్థి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :**డెంగ్యూతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలం ఎస్ కొండాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది చిన్న శంకరంపేట మండలం ఎస్ కొండాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్యామ్ పుష్పలత దంపతుల కుమారుడు కుమ్మరి ప్రభాస్ 20 హైదరాబాదులోని కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు పది రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఇంటికి వచ్చి మెదక్ లోని ప్రైవేట్ దావఖానాలో వైద్య పరీక్షలు నిర్వహించకుగా డెంగీ వ్యాధిగా నిర్ధారణ కావడంతో అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించడంతో నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్లోని యశోద దావఖానకు తరలించారు దావఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో కలగలుపుగా ఉండే ప్రభాస్ ఆకస్మికంగా మృతిచెందడంతో ఎస్ కొండాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# హిందూ సంఘటనయే దేశానికి రక్షణ



**చేగుంట, అక్టోబర్ 5 (సిరి న్యూస్) :** హిందూ సంఘటన ద్వారానే దేశం రక్షించబడుతుందని,హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ చేగుంట విభాగ్ సంఘ శివకృష్ణ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా చేగుంట మండల,పట్టణ శాఖ ఆద్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా నుండి ప్రధాన విధుల గుండా, బస్టాండ్ వరకు స్వయంసేవకులు ఆదివారం పద సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం అని ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ పరిరక్షణకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో రెడ్డి ఆంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రముఖ సోమా సురేష్ తదితరులు పాల్గొన్నారు.